క్లుప్తంగా

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నూతన తహసీల్దార్‌గా డి.వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఘన్‌పూర్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన పూల్‌సింగ్‌చౌహాన్ మేడ్చల్ మల్కాజిగిరికిపై బదిలీపై వెళ్లగా నల్గొండ జిల్లా మర్రిగూడ నుంచి వెంకటేశ్వర్లు ఘన్‌పూర్‌కు బదిలీపై వచ్చారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన నూతన తహసీల్దార్‌ను డిప్యూటీ తహసీల్దార్, ఆర్‌ఐలు, రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆర్‌డీఓ వాసం రామ్మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు.

దేవరుప్పుల తహసీల్దార్‌గా హుస్సేన్..



దేవరుప్పుల: ఎన్నికల ప్రక్రియ బదిలీల్లో భాగంగా నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల తహసీల్దార్ ఇంద్రవెల్లి హుస్సేన్‌గురువారం దేవరుప్పుల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. కాగా, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ పెద్దగొని రాజు తదితరులు ఆయనను సన్మానించి స్వాగతించారు.

జఫర్‌గఢ్ తహసీల్దార్‌గా ఆంజనేయులు..



జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ మండల రెవెన్యూ నూతన తహసీల్దార్‌గా అంబటి ఆంజనేయులు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన స్వప్న ఇటీవల బదిలీపై నల్గొండ జిల్లాకు వెళ్లారు. ఈమే స్థానంలో ఇదే జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఆంజనేయులు తహసీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు ఆర్ఐ అనిల్‌బాబుతో పాటు కార్యాలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

రఘునాథపల్లి తహసీల్దార్‌గా యుగేందర్..



రఘునాథపల్లి: రఘునాథపల్లి తహసీల్దార్‌గా పి.యుగేందర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఒక్కడ పని చేసే ఎండీ అన్వర్ రంగారెడ్డి జిల్లా కడ్తాలకు బదిలీ కాగా ఆయన స్థానంలో జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని ల్యాండ్ రికార్డ్స్ విభాగం నుంచి యుగేందర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. తహసీల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను రెవిన్యూ సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిదులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బచ్చన్నపేట తహసీల్దార్‌గా విశాలాక్షి..



బచ్చన్నపేట: బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన గంగాభవాని వికారాబాద్ జిల్లాకు బదిలీ కాగా ఆమె స్థానంలో నల్గొండ జిల్లా చింతపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన విశాలాక్షి బచ్చన్నపేటకు బదిలీపై వచ్చారు.

మద్యం మత్తులో డ్రైవింగ్ చేయొద్దు



బచ్చన్నపేట: మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురికావొద్దని సీఐ నాగబాబు అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో ఐదు పోలీసు బృందాలతో వాహనాల తనిఖీ, డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఎస్సైలు సతీష్, సృజన్‌కుమార్, నరేష కుమార్, అనిల్ కుమార్, శ్వేత, సిబ్బంది ఉన్నారు.

ఏసీపీకి సన్మానం



పాలకుర్తి: వర్ధన్నపేట ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు సన్మానించారు. గురువారం సురేష్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సిబ్బందితో పలు విషయాలపై చర్చించారు. అలాగే సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్, కొడకండ్ల ఎస్సై శ్రవణ్‌కుమార్‌లు ఏసీపీని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడాలన్నారు.

జనగామ: జూనియర్ కళాశాలలో..



నర్మెట: ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ప్రిన్సిపాల్



రఘునాథపల్లి: కంచనపల్లిలో.. సర్పంచ్ విజయ



నులిపురుగుల నివారణే లక్ష్యం

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు తదితరులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నులిపురుగుల నివారణే లక్ష్యంగా వైద్య సిబ్బంది ముందడుగు వేయాలని అన్నారు. విద్యార్థుల్లో నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో మునిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందె యాకయ్య, వైద్యాధికారులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **- సాక్షి నెట్‌వర్క్**



జనగామ: ఏకశిల స్కూల్‌లో పిల్లలకు మాత్రలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్



దేవరుప్పులలో..



కొడకండ్లలో.. ప్రిన్సిపాల్ దిలీప్



తరిగొప్పలలో..

సైకిల్ యాత్రికుడికి ఘన స్వాగతం

జనగామ రూరల్: జనగామ నుంచి కేధార్‌నాథ్‌కు సైకిల్‌పై వెళ్లి వచ్చిన జనగామకు చెందిన సైకిల్ సాహస యాత్రికుడు రాజును గురువారం కుటుంబ సభ్యులు, జిల్లా జాక్ నేతలు, డాక్టర్ మాచర్ల భిక్షపతి ఘన స్వాగతం పలికారు. జనగామ నుంచి 2,058 కిలో మీటర్లు భారత సైనికులకు మద్దతుగా యాత్ర చేసి తిరిగి రావడం ఎంతో గొప్పవిషయం పలువురు కొనియాడారు. ఈ యాత్ర ఎంతో మంది యువకులకు దేశభక్తి పెంపొందించిన రాజు ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మాజీ సైనికుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు భిక్షపతి అన్నారు. జేఏసీ నేతలు మంగళంపల్లి రాజు,కార్తిక్, కొంద్రు ప్రవీణ్, తుంగ కౌశిక్, బాబు,నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సైకిల్ యాత్రికుడికి స్వాగతం పలుకుతున్న జేఏసీ నాయకులు

పాడిపరిశ్రమతో అన్నదాతకు ప్రత్యామ్నాయ ఆదాయం

దేవరుప్పుల: వ్యవసాయ రైతులకు పాడిపరిశ్రమతో ప్రత్యామ్నయ ఆదాయాన్ని పొందుతారని వైస్‌ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సింగరాజుపల్లి, కామారెడ్డిగూడెం తదితర గ్రామాల్లో గాలికుంట నివారణ టీకా శిబిరాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. రైతులు ఉచిత టీకా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్‌లు మల్లేష్, బిల్లా అంజమ్మ యాదవరెడ్డి, పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్లు పరుశరామిరెడ్డి, గులాం రసూల్, వెటర్నరీ డాక్టర్ సింధుప్రియా, మినీ పాలశీతల కేంద్రం ఇన్‌చార్జ్ నాగరాజు, పెయిడ్ సెక్రటరీ శివా రెడ్డి, గోపాలమిత్ర పాషా, వెటర్నరీ అసిస్టెంట్ సురేందర్ ఉన్నారు.

‘సెయింట్ పాల్స్’ విద్యార్థికి నటరాజ అవార్డు



నిహారికను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

జనగామ రూరల్: ఇటీవల విజయవాడలో వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం ఆధ్వర్యాన నృత్య నీరాజనం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. కాగా, ఈ పోటీలో పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ 2వ తరగతి విద్యార్థిని తాడూరి నిహారిక ఉత్తమ ప్రతిభ కనబర్చి నటరాజ అవార్డు అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎస్.మరియా జోసెఫ్ తెలిపారు. ఆలాగే జనగామ మత్రేయ కూచిపూడి కళాక్షేత్రం నిర్వహించిన భజగోవిందం శ్లోక నృత్యప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శనకు హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు సంపాదించుకుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రతిభ కనబరిచిన నిహారికను అభినందించారు.

ఎన్నారైల ఆర్థిక సాయం

నర్మెట: మండలంలోని హన్మంతాపూర్‌కు చెందిన గుడికందుల రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆర్‌ఎంపీ కే.శే. గడ్డం చంద్రమౌళి కుమారుడు డెన్మార్క్ నివాసి శివకుమార్, అతడి మిత్రులు విషయం తెలుసుకుని ఆస్పత్రి ఖర్చుల కోసం రూ.2 లక్షలను గురువారం అందజేశారు. ఈసందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్తంగా

గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ, నీర్మాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వాత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణిలకు పౌష్టికాహారం, పుట్టిన పిల్లకు ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

తల్లిపాలు శ్రేయస్కరం

కొడకండ్ల: తల్లిపాలు పిల్లల ఎదుగులకు శ్రేయస్కరమని ఆర్‌బీఎస్‌కే డాక్టర్ రజినీకాంత్ అన్నారు. సుతారిగడ్డతండలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీని ఆయన ప్రారంభించి తల్లిపాలపై అవగాహన కల్పించారు.

గేదెల వేలం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెంలోకి తప్పిపోయిన వచ్చిన మూడు గేదెలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం వేలం వేయగా రూ.52వేలకు విక్రయించారు. గ్రామంలోకి దాదాపు మూడు నెలల క్రితం రెండు గేదెలు, ఒక దుడ్డె ఎక్కడినుంచో వచ్చాయి. జీపీ నుంచి చుట్టుపక్కల గ్రామాలకు సమాచారం అందించి టాంటాం వేయించినా ఎవ్వరూ రాకపోవడంతో గురువారం సదరు గేదెలకు వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య ఒక గేదె, దాని దుడ్డెను రూ.31వేలకు, మరొక గేదెను రూ.21వేలకు మంద సోమయ్య వేలం పాటలో దక్కించుకున్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి

నర్మెట: తెలంగాణ డయాగ్నస్టిక్స్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ ఫర్ గుడ్‌గవర్నెన్స్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ పద్మజ కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన ఆమె ఆస్పత్రి పనితీరును పరిశీలించారు. పలు రకాల రక్తపరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ పరీక్షా కేంద్రాల్లో వేల రూపాయల ఖర్చుతోకూడిన పరీక్షలను ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్నదని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి కాలానుగుణంగా వచ్చేవ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆమె వెంట అనిల్ కుమార్ సిబ్బంది ఎ.మల్లయ్య, భాగ్య, పద్మావతి, వేణు, షరీఫ్, శ్రీలత, ఐలయ్య, అరుణతోపాటు తదితరులు ఉన్నారు.

ఎంపీ బాపురావు దిష్టిబొమ్మ దహనం

రఘునాథపల్లి: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బాపురావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గిరిజన సంఘం నాయకులు బానోత్ భిక్షపతినాయక్, కొర్ర రాజేందర్‌నాయక్, మాల్యానాయక్, వెంకట్‌నాయక్, రమేష్, బన్ సూర్య, సక్కునాయక్, గుగులోత్ వీరన్న, చేరాలు, సినాద్రి, గణేష్‌నాయక్, గోరానాయక్, ఏరియా నాయక్, కిషన్‌నాయక్, చంద్రశేఖర్‌నాయక్, బానోతు మోహన్ నాయక్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ సోక్‌పిట్లను నిర్మించాలి

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ సోక్‌పిట్లను నిర్మించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లాడారు. సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలలో జంగ వరుణ్‌కుమార్‌రెడ్డికి చెందిన ఎర్ర చందనం చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. ఈ క్రమంలో అటవీ శాఖ అధికారులకు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ 3 ఎకరాల్లో ఏడేళ్లుగా ఎర్ర చందనం పెంచుతున్నట్లు తెలిపారు. బుధవారం చెట్లను చూసేందుకు వెళ్లగా 20 చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేసినట్లు గుర్తించినట్లు చెప్పారు. తనకు రూ.15 లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయాడు.

అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

బచ్చన్నపేట: అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలందరికీ క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని వైద్యాధికారి ఝాన్సీ అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూర్, ఆలింపూర్ గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు వైద్య పరీక్షలను నిర్వహించారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

సాక్షి నెట్‌వర్క్: జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలనే డిమాండ్‌తో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. గురువారం నాటికి సమ్మె 29వ రోజుకు చేరింది. కార్మికులు చేపట్టిన సమ్మెను పలు పార్టీల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామాల్లో చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఎనలేని సేవలందించిన గ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం తగదని అన్నారు. వెంటనే జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రఘునాథపల్లిలో జీపీ సిబ్బంది తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో ఎంఎస్‌ఎఫ్, వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పెస్ నాయకులు, టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదుపై చైతన్యం చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ రామ్మూర్తి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ పరిధి వివిధ గ్రామాల్లో నూతన ఓటర్ల నమోదుపై ప్రజలను చైతన్యం చేసేలా.. వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ వంతు బాధ్యతగా పని చేయాలని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీఓ, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వాసం రామ్మూర్తి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మండల అధ్యక్షులు, కార్యదర్శులతో గురువారం ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి సీఎం కాబోయేది కేసీఆరే..



మాట్లాడుతున్న మండల శ్రీరాములు

తరిగొప్పుల: ముచ్చటగా మూడోసారి కూడా సీఎం కాబోయేది కేసీఆరే అని, స్థానికుడినైన తనకు జనగామ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం ఉందని బీఆర్‌ఎస్ పార్టీ తరఫున టికెట్ ఇస్తే గెలిచి చూపిస్తానని ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికుడైతేనే నియోజకవర్గ సమస్యలు తీరుతాయని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ధనార్జనే ధ్యేయంగా పాలను సాగుతుందన్నారు. అంతకుముందు రైతు పంట రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచ్చ నిత్యానందం, ఆవుల రాములు, సిరిగిరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



సింగరాజుపల్లిలో మాట్లాడుతున్న రవీందర్

దేవరుప్పుల: ఎస్సీ సామాజికవర్గంలో ఆర్థిక అసమానతల్ని తొలగించేందుకు దోహదపడే వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపెల్లి శ్యాం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంతోపాటు సింగరాజుపల్లిలో ఎమ్మార్పీఎస్ విశ్వరూప సన్నాహక సమావేశాన్ని సందెన రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజల్ని సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కో ఇన్‌చార్జ్ భుంజురి విజయ్, జిల్లా నాయకులు పడమటింటి నరసింహులు, సురేశ్ మహాజన్, జోగు ముత్తయ్య, మండల నాయకులు ఉప్పుల సామ్రాట్, జోగు నవీన్, ఉప్పుల రోహిత్, సాయి, సిద్ధు, కొంగరి రాములు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ

తరిగొప్పుల: ఇళ్ల స్థలాలు అందించేందుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మండలంలోని అక్కరాజుపల్లిలో సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్ అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పాల్గొని డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో నుంచే అర్హులైన 16 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఉన్నట్లయితే రెండు రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఉపసర్పంచ్ మంచినీళ్ల అరుణ, మాజీ సర్పంచ్ జొన్నగొని కిష్టయ్య, జొన్నగొని సుదర్శన్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులపై కోతుల దాడి



కోతుల దాడిలో గాయపడిన విద్యార్థిని

జనగామ: జిల్లా కేంద్రంలోని ఏబీవీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులపై గురువారం కోతులు దాడికి పాల్పడ్డాయి. 150కి పైగా కోతుల గుంపు స్కూల్‌కు వెళ్తున్న పలువురు విద్యార్థులను గాయపరిచాయి. దీంతో అక్కడే ఉన్న స్థానికులు వానర సైన్యాన్ని తరిమికొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పాఠశాల విద్యార్థులు బయట తిరుగుతున్నా ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండడం లేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

డీఈవోకు ఫిర్యాదు

ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాయకుడు ఎండీ సమ్మత్ డీఈఓకు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వలన పిల్లల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం 9.30కు విధులకు హాజరుకావాల్సిన టీచర్లు 10గంటలు దాటినా హాజరుకావడం లేదన్నారు. దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



చిల్పూరు: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

పంట రుణాలు మాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. **- సాక్షి నెట్‌వర్క్**



జఫర్‌గఢ్‌లో..



తరిగొప్పులలో..



పాలకుర్తి: రాజీవ్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు



లింగాలఘణపురంలో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



రఘునాథపల్లిలో..

ఆలయంలో ప్రత్యేక పూజలు



జనగామ రూరల్: అధిక శ్రావణ మాసం పురస్కరించుకొని గురువారం పట్టణంలోని గుండ్లగడ్డ ఉమా మహేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలయ పూజారి రాజేష్ భార్గవ ఆధ్వర్యంలో భక్తులు విష్ణు, లలిత సహస్ర నామం, మహాగౌరి అష్టోత్తర శతనామావళి, పారాయణం చేశారు. మహిళలు 33 రకాల నైవేద్యాలతో శివపార్వతులకు ప్రసాదాన్ని సమర్పించారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి



ఝాన్సీరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రానికి తొలిసారి వచ్చిన ఆమెకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికి సన్మానించారు. వారాంతపు సంతలో ఆమె కలియ తిరిగి ప్రజలను, వ్యాపారులను ఆత్మీయ పరిచయం చేసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

మండలంలోని నర్సింగాపురం, ఏడునూతుల, రామవరం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన నర్సమ్మ, లక్ష్మి, చెరుకు సైదులు, యాకయ్య కుటుంబాలను ఆమె పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట నాయకులు సురేష్‌నాయక్,రాజేష్‌నాయక్, సోమనర్సయ్య, రమేష్,వంశీకృష్ణ, మహేందర్, శ్రీకాంత్ ఉన్నారు.